
ఇఫ్తార్ | 6:31
శుక్రవారం
సహర్ | 5:06
శనివారం

యథేచ్ఛగా రవాణా



- రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న సరుకులు
- బిల్లులు లేకుండానే తరలిస్తున్న వ్యాపారులు
- వాణిజ్య, రవాణా శాఖల తనిఖీలు కరువు
- ప్రభుత్వ ఆదాయానికి గండి

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పక్క రాష్ట్రాల నుంచి సరుకులు అక్రమంగా సరిహద్దులు దాటి జిల్లాకు వస్తుండడం, జిల్లా నుంచి పక్క రాష్ట్రాలకు సరుకులు తరలించడం యథేచ్ఛగా సాగుతోంది. సరుకులను ఎలాంటి బిల్లులు లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా తరలిస్తూ జోరుగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. వీటితో పాటు సమీపాల్లోని నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి ప్రతీ నిత్యం ఎలాంటి బిల్లులు లేకుండా పదుల సంఖ్యలో వివిధ వాహనాల్లో పలు సరుకులు రవాణా చేస్తున్నారు. దీంతో పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది.

ప్రైవేటు ట్రావెల్స్‌ల్లోనూ...

ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలను పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. చట్టాలకు తూట్లు పొడుస్తున్నాయి. పరిమితికి మించి యథేచ్ఛగా సరకులను వేసి తరలిస్తున్నాయి. ప్రయాణికులను మాత్రమే చేర వేసేందుకు అనుమతి ఉన్నా...దీనికి విరుద్ధంగా ఆపరేటర్లు వివిధ సరకులను రవాణా చేస్తున్నారు. వేగంతో వెళ్లే బస్సులపై బరువైన వస్తువులను వేయడం వల్ల అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఏపీ మోటారు చట్టంలోకి 203 నిబంధన ప్రకారం సరకు రవాణా నిషిద్ధం. కేవలం ప్రయాణి కులకు సంబంధించిన సామానులనే అనుమ తిస్తారు. దీనికి విరుద్ధంగా విచ్చలవిడిగా కార్గోను చేర వేయడం వల్ల ఆ వాహనం ఎత్తు బరువులో తేడా వస్తోంది. దీని వల్ల వాహనం కుదుపులకు గురై ప్రమాదాలకు లోనయ్యే అవకాశాలున్నాయంటున్నారు. జిల్లా కేంద్రంగా పలు ప్రైవేటు ట్రావెల్స్ ఏజెన్సీలు నడుస్తున్నాయి. ఇవి దాదాపు పదుల సంఖ్యలో బస్సుల వరకు తిప్పుతున్నాయి. ఎక్కువగా ముంబై, నాగ్ పూర్, బీవండి, పుణే, షిరిడి, హైద్రాబాద్ తదితర చోట్లకు వెళ్తుంటాయి. ఏసీ, నాన్- ఏసీ, స్లీపర్ సర్వీసులు తిరుగుతున్నాయి.

జగిత్యాల జిల్లా మీదుగా నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేటు బస్సుల వరకు నడుస్తుంటాయి. శని, ఆది వారాలు మినహా సాధారణ రోజుల్లో వీటిల్లో పెద్దగా డిమాండ్ ఉండదు. ప్రయాణికులు తక్కువగా ఉన్న సందర్భాల్లో నష్టాలను భర్తీ చేసుకునేందుకు సరుకు రవాణా వైపు ప్రైవేటు ఆపరేటర్లు మొగ్గు చూపుతున్నారు. పలు వ్యాపార వస్తువులను బుక్ చేసుకుని పార్సిల్ ఏజెన్సీల మాదిరిగా రవాణా చేస్తున్నారు.

మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి సిమెంట్, మార్బుల్స్ పె ద్దఎత్తున జిల్లాకు దిగుమతి అవుతుండడమే కాకుండా, ఇక్కడి నుంచి ఇ తర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. పలు ప్రాంతాల నుంచి ఎలక్ట్రా ని క్, గృహోపకరణ, ప్లాస్టిక్ సామగ్రి, విత్తనాలు, ఎరువులు, ఇతర వస్తువు లను కూడా పన్నులు చెల్లించకుండానే తరలిస్తున్నారు. పప్పుదినుసులు, చక్కర, ఇతర నిత్యావసర కిరాణ వస్తువులను సైతం జీరోలో తరలిస్తున్నారు. ట్రక్కులు, లారీలు, ఇతర వాహనాల్లో సరుకు లను తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమ రవాణాపై గతంలో వాణిజ్య పన్నుల శాఖ త నిఖీలుండేవి. ఏ సరుకును అయినా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతా నికి తీసుకవెళ్లాలంటే బిల్లులు, వే బిల్లులతో సరుకులు రవాణా చేయాలని సంబంధిత శాఖ అధికారు లు చెబుతున్నప్పటికీ వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. సరిహద్దుల వద్ద తనిఖీలు అంతంతమాత్రంగానే ఉండడం, మార్గమధ్యంలో వాహనాలను నిలిపి వాణిజ్య పన్నుల శాఖాధికారులు తనిఖీలు చేయకపోవడంతో సరుకుల అక్రమ రవాణా జోరుగా సాగుతోంది.

నిబంధనల ప్రకారం వ్యాపార సంబంధమైన వస్తువు లను రవాణా చేయ కూడ దు. చాలా ట్రా వెల్స్ సంస్థలు ఇలా అనుమతి లేకుండా చేరవేస్తున్నా యి. దీని వల్ల ప్రయా ణికుల వాహనాలు సరుకు రవాణా వాహనాలుగా మారు తున్నాయి. నిబంధనల ప్రకారం వ్యాపార సంబంధమైన వస్తువులను రవాణా చేయకూడదు. చాలా ట్రావెల్స్ సంస్థలు ఇలా అనుమతి లేకుండా చేర వేస్తున్నాయి. పలు బస్సుల డిక్కీల్లో వివిధ సరుకులను చేరవేస్తున్నారు. ఇలా వాహనాలను తీసుకెళ్లడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా మీదుగా అక్రమ రవాణా..

వాణిజ్య పన్నుల శాఖ చెక్ పోస్టులను ఎత్తివేయడంతో వ్యాపారులు సరుకులను ఎగుమతి, దిగుమతి చేస్తూ జీరో దందాలకు పాల్పడుతున్నారు. ఏ సరుకును అయినా ఒక చోటు నుంచి మరో చోటకి తీసుకువెళ్లాలంటే బిల్లులు, వే బిల్లులు తప్పనిసరిగా ఉండాలి. జీఎస్టీ అమలులోకి వచ్చాక వే బిల్లులతో సరుకుల రవాణా చేయాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

వే బిల్లులు లేకుండా సరుకుల రవాణా చేస్తే చర్యలు: ఆనంద్ రావు, జిల్లా వాణిజ్య పన్నుల శాఖ అధికారి

బిల్లులు, వే బిల్లులు లేకుండా సరుకుల రవాణా చేస్తే చర్యలు తప్పవు. వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు అవసరమైన సం దర్భాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాము. అక్రమ సరుకుల రవాణా మా దృష్టికి రాలేదు. ఎవరైన నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేసి అపరాద రుసుము విధిస్తాము.

బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ధర్మపురి, మార్చి 14: ధర్మపురి పట్టణంలోని కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా నలుమాసు వైకుంఠం, కస్తూరి రాజన్న, పోగుల గుండయ్య, కస్తూరి మురళి, రవికుమార్, మూర్తి హాజరయ్యారు. పలు తీర్మాణాలు చేసి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావుకు పంపించారు. శ్రీధర్, మల్లేష్, మదుకర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రండి

ప్రభుత్వ విప్ అడ్లూరికి ఆహ్వానం అందజేత



ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆహ్వానిస్తున్న ఈవో శ్రీనివాస్

ధర్మపురి, మార్చి 14: ధర్మపురి క్షేత్రంలో మార్చి 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను హాజరు కావాలని కోరుతూ గుతలరువారం ఆ లయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆహ్వానించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉన్న ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, సతీసమేతంగా బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం స్వామి శేష వస్త్రం కప్పి, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి సత్కరించారు. స్పందించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ఉత్సవాలకు హాజరవు తామని హామీ ఇచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఆయన వెంట వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూప రింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమాండెంట్

జగిత్యాల, మార్చి 14(ఆంధ్రజ్యోతి) : రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు చేబడుతున్నట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. లోక సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర సాయుధ బలగాలు గురువారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్ బృందం సభ్యులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు కేంద్ర బలగాలతో కలిసి జిల్లా పోలీసులు పనిచేస్తారని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్‌తో పాటు రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితి, పోలింగ్ స్టేషన్ల వివరాలను సీఐఎస్ఎఫ్ అధికారులకు ఎస్పీ వివరించారు. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఇన్స్‌పెక్టర్ సచిన్ ఉన్నారు.

కుల వృత్తులు, కుల సంఘాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న పెరిక సంఘం నాయకులు

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కుల వృత్తులు, కుల సంఘాల అభివృద్ధికి అవసరమైన కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బీఎల్ఎన్ గార్డెన్స్‌లో జరిగిన జిల్లా పెరిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతలతో పాటు ఎమ్మెల్సీ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయిన బొడ్డు బుచ్చన్న, గౌరవాధ్యక్షుడిగా అంకతి గంగాధర్ నాయకులు బొడ్డు లక్ష్మణ్‌లతో పాటు పలువురు సంఘ నాయకులు ప్రమాణ స్వీకారం చేయగా వారిని ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెరుక సంఘం సభ్యుల సంక్షేమానికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు మద్ద లింగన్న, ఘటిక విజయ్ కుమార్, సుంకరి దయానంద్, వీరన్న, బాల ముకుందం పాల్గొన్నారు.

గీతా విద్యాలయం మైదానంలో మోదీ బహిరంగ సభ

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హౌజింగ్ బోర్డు సమీపంలో గల గీతా విద్యాలయం మైదానంలో ఈనెల 18వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను నిర్వహించడానికి కమలనాథులు ఏర్పాట్లు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో విజయ సంకల్ప సభ పేరిట సుమారు లక్ష మంది జనంతో భారీ బహిరంగ సభను నిర్వహించడానికి అవసరమైన పనులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణలు పరిశీలించారు. మరోవైపు పోలీసు, రెవెన్యూ అధికారులు సైతం ప్రధాని పర్యటన ఏర్పాట్లపై దృష్టి సారించారు. పలువురు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు గీతా విద్యాలయం మైదానాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. స్పెషల్ ఫోర్స్ పోలీసు సిబ్బంది మైదానం చుట్టు ప్రక్కల ప్రాంతాలపై నిఘాను ఉంచారు.

ఉద్యమకారుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఉద్యమకారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఉద్యమకారుడు, జేఏసీ కన్వీనర్ ఎన్నమనేని శ్రీనివాస్ రావు అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం ఎమ్మెల్సీ పరామర్శించారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, త్వరలోనే విధివిధానాలను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

●కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరికల కార్యక్రమం కొనసాగింది. పట్టణంలోని 40, 25వ వార్డులకు చెందిన 100 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, పీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం ఉన్నారు.

సీసీ రహదారులకు రూ.కోటి

మల్యాల, మార్చి 14: మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఈజీఎస్ ద్వారా రూ. కోటి నిధులను ఎంపీ బండి సంజయ్ మంజూరు చేశారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు తెలిపారు.

తాటిపల్లికి రూ.10లక్షలు, మల్యాలకు రూ.15లక్షలు కాగ మిగితా గ్రామాలకు రూ.5లక్షల చొప్పున మంజూరి అయినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట గాజుల మల్లేశం తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ●ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంది
- ●ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్



ప్రభుత్వ భూమి హద్దు పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

ధర్మపురి, మార్చి 14: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని గాదెపల్లి శివారులో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూమి హద్దు పత్రాలను 84 మంది అర్హులైన లబ్దిదారులకు కొసునూర్‌పల్లెలో గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత 2014 లో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో గాదెపల్లి శివారులో సుమారు 100 మంది ని రు పేదలకు భూమి పంపిణీ చేశామన్నారు. ఆ భూమికి హద్దులు చూపించలేద ని, ఎన్నికల్లో గెలిచిన తరువాత ఖచ్చితంగా హద్దు పత్రాలను పంపిణీ చేస్తానని తాను హామీ ఇచ్చినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల భూమి పేద ప్రజలు భూమి సాగు చేసుకోలేదని, నానా ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీ మేరకు హద్దు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన వారికి కూడ త్వరలో పత్రాలను పంపిణీ చేస్తామని వివరించారు. కోర్టు కేసు వల్ల కొంత ఆలస్యం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాట నిలబెట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్‌టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంట్, ఆరోగ్య శ్రీ పెంపు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కృష్ణచైతన్య, ఆర్ఐ వెంకటేష్, ఎంపీటీసీ కుంట రజిత-సుధాకర్, మాజీ సర్పంచ్ ఎన్నం లక్ష్మారెడ్డి, బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, మండల అధ్యక్షులు రాందేని మొగిలి, ఆశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేడీసీసీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కేడీసీసీబీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రావు



మల్లాపూర్‌లోని సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

మల్లాపూర్, మార్చి, 14 : రైతుల అభివృద్ధికి కోసం ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఏఎఫ్‌సీఎస్‌వోబీ, టీఎస్‌సీఏబీ, కేడీసీసీబీ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాంను వారు ప్రారంభించినంతరం కేడీసీసీ స్టోరేజ్, ఆఫీస్ నూతన కార్యాలయం భవనం నిర్మాణికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని పేర్కొన్నారు. రైతుల కోసం సొసైటీ ద్వారా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, సామాగ్రిలను అందజేస్తున్నామన్నారు. అదే విధంగా కేడీసీసీ బ్యాంకు ద్వారా రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించి అదుకుంటామన్నారు. కేడీసీసీ ద్వారా అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను రవీందర్ రావు రైతులకు వివరించారు. రైతులు పండించిన ధాన్యంను కేడీసీసీ ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయాలు జరపాలన్నారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క రైతు బాధ్యత తీసుకొంటే మరింత లాభాలు పొంది మరింత సేవలను పొందవచ్చునని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లా పూర్ పీఏసీఎస్ చైర్మన్ వేంపేట్ నర్సారెడ్డి, పాలకవర్గం డైరెక్టర్లు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు జరపాలి

జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్ సప్లయి అధికారులు, పారాబాయిల్డ్ రైస్ మిల్లర్లు, రా రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసు కోవాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, తూనికలు కొలతలు శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, కార్మికశాఖ, సహకార శాఖలకు చెందిన పలువురు అధికారు లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనదని జిల్లా అదనపు కలెక్టర్ పర్స రాంబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకరలు అన్నారు. గురువారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులకు శిక్షణను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికల అన్ని అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి యుండాలన్నారు. ఈవీఎంలు, పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. సెక్టార్ మ్యాపింగ్, కనీస వసతులు గురించి పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిగా మెట్‌పల్లి ఆర్‌డీవో శ్రీనివాస్ వ్యవహరించగా జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవ ర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ రాంబాబుకు అభినందనల వెల్లువ

●జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పర్స రాంబాబును గురువారం పలువురు సివిల్ సప్లయి ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని చాంబర్‌లో నూతన అదనపు కలెక్టర్ రాం బాబును కలిసి పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా సివిల్ సప్లయి ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ల సంఘం నాయకులు చింతకింది శ్రీనివాస్, బొమ్మెన శంకర్, వాజిద్, మహ్మద్, నరసింహరెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్లు

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం హైద్రాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్లు రాంబాబు, దివాకరలు హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగింత, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం తదితర అంశాలపై అధికారులకు పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, సీపీవో పూర్ణచందర్, మైనింగ్ అధికారి రాథోడ్ విజయ్ కుమార్, మెప్మా పీడీ శ్రీనివాస్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెద్దపల్లిటౌన్, మార్చి 14: విద్యుదాఘాతంతో గురువారం ఓ వ్యక్తి మృతిచెందాడు. పట్టణంలోని కమాన్ రాజీవ్ రహదారి ప్రాంతానికి చెందిన కాటన్ శ్రీనివాస్ తన ఇంటి రెండో అంతస్తులో ఉన్న ఇనుప పైపులను తీస్తుండగా పైన ఉన్న 11 కేవీ లైన్లకు తగిలి విద్యుత్ సరఫరా అయ్యి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య రమ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, మార్చి 14: ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని ఆదికేశవ పెరుమాండ్ల స్వామి గుట్ట ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని ఎస్ఐ రమాకాంత్ గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,080 నగదు, నాలుగు బైక్‌లు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నామని పేర్కొన్నారు. గుట్ట ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేశామని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని వివరించారు.

రేషన్ బియ్యం గోదాంకు తరలింపు

ధర్మారం, మార్చి 14: మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఖైరెడ్డిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన 150 క్వింటాళ్ల రేషన్ బియ్యంను గురువారం ధర్మారం నుంచి సివిల్ సప్లై అధికారులు పెద్దపల్లి ఎంఎల్ఎస్(గోదాం)కు తరలించారు.

బుధవారం ఖైరెడ్డిపల్లిలో నలుగురు వ్యక్తులు అక్రమంగా రేషన్ బియ్యంను నిల్వ చేశారని సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి అక్కడి నుంచి ధర్మారంలోని రేషన్ దుకాణంలో భద్రపరిచారు. ఇక్కడి నుంచి గురువారం సాయంత్రం సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్‌లు శంకర్, రవీందర్‌రాథోడ్, పెద్దపల్లి, మంథని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు మల్లికార్జున్, శ్రీనివాస్ పెద్దపల్లి ఎంఎల్ఎస్(గోదాం)కు తరలించారు.

చికిత్స పొందుతూ వలస కార్మికురాలి మృతి

పెద్దపల్లి రూరల్, మార్చి 14: మండలంలోని ఓ ఇటుక బట్టీలో బతుకుదెరువు కోసం వచ్చిన వలస కార్మికురాలు చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాఘవపూర్‌లోని ఓ ఇటుక బట్టీలో పనిచేసేందుకు ఒరిస్సా నుంచి సమిత్ర బోయి(57) కార్మికురాలు వచ్చింది.

అనారోగ్య సమస్యలు ఉన్నాయని, బుధవారం ఆస్తమా ఎక్కువ కావడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త సర్తా బోయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు.

బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు.. రహస్యమేంటి?

» ఇమడలేకనే బీఆర్ఎస్ వీడుతున్నా: కోనేరు కోనప్ప

» మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కాగజ్‌నగర్, మార్చి 14: బీఆర్ఎస్, బీఎస్పీతో పొత్తుపెట్టుకోవటం వెనుక రహస్య ఒప్పందం ఏంటని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనపై లేనిపోని ఆరోపణలు చేసి ఓడించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో బీఆర్ఎస్ జత కట్టడం ఇమడలేకనే ఆ పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కోనప్ప కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు జెడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ ఛైర్మన్ రాజేందర్‌తోపాటు పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌పై తనకు ఎలాంటి కోపం లేదన్నారు. తనకు ఎలాంటి పదవులు వద్దని, కేవలం సిర్పూరు నియోజకవర్గ అభివృద్ధి చాలని వ్యాఖ్యానించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. సిర్పూరు నియోజవర్గ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

బీఆర్ఎస్‌కు పెద్దిరెడ్డి రాజీనామా

హుజూరాబాద్, హైదరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తరువాత కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. తన ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా అధిష్ఠానం వ్యవహార శైలి ఉందని, అది నచ్చకనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం రాజీనామా లేఖను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, రాజకీయాలపై సుదీర్ఘ అనుభవం కలిగిన తనకు పార్టీలో సముచిత గౌరవం లభించలేదని పెద్దిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానన్నారు. కాగా ఆయన అధికార కాంగ్రెస్‌లో చేరతారని సమాచారం.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ముగ్గురు

మహబూబ్‌నగర్, మార్చి14: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగిసింది. ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ముగ్గురు అభ్యర్థులు మాత్రమే పోటీలో నిలిచారు. మొత్తం 16మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పరిశీలనలో ముగ్గురి దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. 10 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్‌కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్‌గౌడ్ బరిలో నిలిచారు. 28న ఎన్నిక జరగనుంది.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన జానారెడ్డి

» రఘువీర్‌రెడ్డి విజయానికి సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న రఘువీర్‌రెడ్డి విజయం కోసం సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మాజీ మంత్రి జానారెడ్డి కోరారు. గురువారం బంజారాహిల్స్‌లోని మంత్రి నివాసానికి వెళ్లిన జానారెడ్డి తన కుమారుడు రఘువీర్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో తమ మధ్య ఉన్న అనుబంధాన్ని ఇరువురు నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రఘువీర్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

ఆటోడ్రైవర్ల సమస్యలపై నిర్లక్ష్యం వీడాలి: హరీశ్

హైదరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆటో నడవడం లేదని మనస్తాపంతో నిజామాబాద్‌లో ఓ సోదరుడు తన భార్యతో సహా ప్రాణాలు తీసుకున్న హృదయ విదారక ఘటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించకపోవడం బాధాకరమని గురువారం ఎక్స్(ట్విటర్) వేదికగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన వారి బిడ్డ భవిష్యత్‌కు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆ కుటుంబానికి వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. అలాగే ఆటోడ్రైవర్ల జీవనసమస్యకు పరిష్కారం చూపాలని, వారికి రూ.12వేల భృతి ఇవ్వాలని హరీశ్‌రావు కోరారు. కాగా, డీఎస్సీ పరీక్షలకు ముందే టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సంతోషకరమని మరో ట్వీట్‌లో హరీశ్ పేర్కొన్నారు.

డీకే శివకుమార్‌ను కలిసిన మల్లారెడ్డి

తనయుడితో కలిసి బెంగళూరుకు.. కర్ణాటక డిప్యూటీ సీఎంతో భేటీ

పార్టీ మారుతున్నారనే ఊహాగానాలు.. వ్యాపార లావాదేవీలేనన్న మల్లారెడ్డి

హైదరాబాద్/మేడ్చల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం బెంగళూరులోని ఒక హోటల్లో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు కలిశారు. మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి కూడా వెంట ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లోకి చేరుతున్న నేపథ్యంలో మల్లారెడ్డి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం డిల్లీలో కాంగ్రెస్ ముఖ్యనేత ప్రియాంకగాంధీని కలిసేందుకు అవకాశం ఇప్పించమని మల్లారెడ్డి కుటుంబసభ్యులు డీకేను కోరినట్లు సమాచారం. గత వారమే మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి సీఎం సలహాదారు అయిన వేంనరేందర్‌రెడ్డితో భేటీ అయ్యారు. అప్పుడే ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ప్రచారం జరిగింది. దాంతో కేటీఆర్ మల్లారెడ్డిని తన నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. తనకు కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదని మల్లారెడ్డి కేటీఆర్‌కు చెప్పారు. ఆ మాట చెప్పి వారం గడవక ముందే డీకే శివకుమార్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ మారుతున్నట్లు వచ్చిన ఆరోపణలను మల్లారెడ్డి ఖండించారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. బెంగళూరుకు ఒక ఫంక్షన్‌కు వచ్చానని, అక్కడ ఒక ప్రైవేటు వర్సిటీ అమ్మకానికి ఉందని ఫ్రెండ్ చెబితే దాని కొనుగోలు గురించి మాట్లాడటానికి మధ్యవర్తి ద్వారా డీకే శివకుమార్‌ను కలిశానని తెలిపారు. , రాజకీయాలేవీ మాట్లాడలేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి 75 ఏళ్లు దాటుతాయని, ఆ ఎన్నికల్లో పోటీచేసే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్లు బీఆర్ఎస్‌లోనే ఉంటూ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. మల్లారెడ్డి డీకే శివకుమార్ దగ్గరే ఆగిపోకుండా ప్రియాంకగాంధీ అపాయింట్‌మెంట్ అడగడం ఊహాగానాలకు తావిస్తోంది. ఆస్తులను కాపాడుకోవడానికి కాంగ్రెస్‌లోకి వెళ్లడమే మార్గమని మల్లారెడ్డి భావిస్తున్నారని కాంగ్రెస్‌లోని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మల్లారెడ్డి రాకను మేడ్చల్ కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, సుధీర్ రెడ్డి, వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ వ్యతిరేకిస్తున్నారు. రేవంత్ సన్నిహితుడిని కలిసినా చేరిక పని కాకపోవడంతో మల్లారెడ్డి బెంగుళూరు వైపు నుంచి నరుక్కొస్తున్నారని భావిస్తున్నారు.

ఆపరేషన్ రేవంత్!

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తోంది. రేవంత్ ఆయన సహచర బృందం కదలికలను గుర్తించడంతో పాటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డబ్బులు ఎక్కడినుంచి, ఏయే మార్గాల్లో, ఎవరెవరు సర్దుబాటు చేస్తున్నారు..? అనే వివరాలను ప్రణీత్ ట్యాపింగ్ చేశారు. ముఖ్యంగా ఎన్నికలకు కొద్ది నెలల ముందు నుంచి రేవంత్‌తో పాటు ఆయనకు అత్యంత సన్నిహితులు, సహకరించే అందరి ఫోన్‌లపైనా ట్యాపింగ్ కొనసాగినట్లు ఆధారాలు లభించినట్లు తెలిసింది. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఆదేశాల మేరకు నడుచుకున్న ప్రణీత్.. రాజకీయ నాయకులు, పోలీసులతో పాటు ప్రైవేటు వ్యక్తుల సహకారం కూడా తీసుకున్నారు. ఎక్కడికక్కడ తమకు అందుతున్న సమాచారం, ఫోన్ నంబర్ల ఆధారంగా ఎస్ఐబీ ప్రధాన కార్యాలయం, ఇతర వార్ రూంల నుంచి రోజుల వ్యవధిలోనే వందల ఫోన్‌ల ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. హార్డ్ డిస్కుల ధ్వంసం, కీలక పత్రాల దహనం కేసు దర్యాప్తులో భాగంగా ప్రణీత్ ఫోన్‌లోని వాట్సాప్ చాటింగ్‌లను దర్యాప్తు అధికారులు పరిశీలించగా బీఆర్ఎస్ నేతలతో పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలను పరిశీలించారు. ఎన్నికల్లో డబ్బులు ఎవరెవరి చేతులు మారుతున్నాయన్న సమాచారం గుర్తించి కట్టడి చేశారని స్పష్టమైంది. అరెస్టు సమయంలో ప్రణీత్ రావును ప్రాథమికంగా విచారించగా ఒక ఎస్పీ, ఎస్ఐబీ అప్పటి చీఫ్ ఆదేశాల మేరకే తాను, తన బృందం పనిచేసినట్లు వెల్లడించినట్లు తెలిసింది. ప్రణీత్‌ను కస్టడీకి తీసుకుని విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఏడు రోజుల కస్టడీ



ప్రణీత్‌రావు (ఫైల్)

కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ప్రణీత్‌రావు కేసుకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన దర్యాప్తుపై సీఎం రేవంత్ పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఆరా తీసినట్లు సమాచారం. దీంతో వారు సమగ్ర నివేదిక అందించారని తెలిసింది. ప్రణీత్ వ్యవహారంలో వెలుగులోకి వచ్చిన వ్యక్తుల పేర్లు.. అనుసరించాల్సిన విధానాలపై సీఎంకు వివరించినట్లు సమాచారం. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది.

ఉన్నతాధికారుల చుట్టూ ఉచ్చు

ప్రణీత్‌తో అంటకాగి కుట్రలో భాగస్వాములైన ఎస్ఐబీ అప్పటి ఉన్నతాధికారులను నేడో రేపో విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఎన్నికల ముందు పనిచేసినవారిపై దృష్టిపెట్టినట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో అధికారులు వారి ఇళ్లలోనే ప్రత్యేక గదుల్లో (వార్ రూమ్‌లు) ఏర్పాట్లు చేసి, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిని సిద్ధం చేసిన ప్రణీత్‌కు పలువురు సహచరులూ సహకరించినట్లు తెలుస్తోంది. మూడు నియోజకవర్గాల్లో విజిలెన్స్‌లో పనిచేస్తున్న ఇద్దరు, ఎస్ఐబీ అధికారి ఇళ్లలో వార్ రూమ్‌లను ఏర్పాటు చేసి, ప్రముఖుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్నికల సందర్భంగా ఓ పార్టీ నిధుల తరలింపులోనూ ప్రణీత్ కీలక పాత్ర పోషించారని అనుమానిస్తున్నారు. డబ్బు, బంగారం, వస్తువులను చేరవేసేందుకు సొంత, ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ వాహనాలను వినియోగించారనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ప్రణీత్ ఫోన్ నుంచి కీలక వివరాలు సేకరించే పనిలో సైబర్ నిపుణులు ఉన్నారు. ఆయన తొలగించిన డేటాను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది బయటకు వస్తే మరింతమంది అరెస్టయ్యే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే ఎస్ఐబీ లాగర్ రూమ్‌లో పనిచేసిన ఇన్‌స్పెక్టర్, ఎస్సైలను విచారించారు.

ట్యాపింగ్ చేయమన్నది ఎవరు?

ట్యాపింగ్‌కు ఎవరు ప్రోత్సహించారు? ఎలాంటి సమాచారం సేకరించారు? ఎవరి పాత్ర ఎంత? అనే ప్రశ్నలకు ప్రవీణ్ స్పష్టంగా సమాధానం ఇచ్చారని తెలుస్తోంది. ఈ మేరకు పంజాగుట్ట పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించారు. ప్రణీత్ ఫోన్ డేటా విశ్లేషించి, ఏయే నంబర్లతో ఎంతమందితో టచ్‌లో ఉన్నారో తెలుసుకున్నారు. ఎవరెవరి ఫోన్‌లు ఎంత కాలం ట్యాప్ చేశారు? తదితర అంశాలను దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వార్ రూమ్‌లకు ఈ డేటాను అందించినట్లు అంచనాకు వచ్చారు. డేటాను కాపీ చేసిన హార్డ్ డిస్కులు ఎక్కడున్నాయో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేక బ్యారెక్.. పకడ్బందీ భద్రత

ప్రణీత్‌ను విచారించి ఆధారాలు, సమాచారం రాబట్టేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ గురువారం నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రణీత్ న్యాయవాదులకు జడ్జి సూచించారు. శుక్రవారం వాదనలు జరిగే అవకాశముంది. కాగా, పోలీసుల అదుపులో ఉన్న ఆయనను బుధవారం రాత్రి చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించారు. ప్రణీత్‌ను భద్రతా కారణాల దృష్ట్యా ప్రత్యేక బ్యారెక్‌లో ఉంచారు. సీసీ కెమెరా నిఘాతో పాటు నిరంతరం జైలు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. అటువైపుగా ఇతర ఖైదీలను అనుమతించడం లేదు. గురువారం ఉదయం ప్రణీత్ తరఫు న్యాయవాది అనుదీప్, సోదరుడు వంశీ ములాఖాత్ అయ్యారు.

కాంగ్రెస్‌లోకి జితేందర్‌రెడ్డి!

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి జితేందర్ నివాసానికి వెళ్లి అరగంట పాటు సమావేశమయ్యారు. ఇది జితేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న ప్రచారానికి మరింత ఊతమిచ్చినట్టైంది. మరోవైపు ఈ పరిణామం మహబూబ్‌నగర్ జిల్లాలోనూ కలకలం రేపింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలి వరకు ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో కాంగ్రెస్ నుంచి జితేందర్‌రెడ్డి పోటీ చేస్తారని పెద్దఎత్తున చర్చ జరిగింది. ఇక గురువారం సాయత్రం మహబూబ్‌నగర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం వెళ్లి కలిశారంటేనే పార్టీలోకి ఆహ్వానించడానికి కాదా? అని వ్యాఖ్యానించారు. జితేందర్‌రెడ్డి మనస్తత్వం తనకు తెలుసని, ఎంపీగా రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి పనిచేస్తే బీజేపీ మోసం చేసిందని ఆరోపించారు.

ఎన్నికల్లో పోటీ చేయను..

తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదని జితేందర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. రేవంత్‌తోనూ ఎన్నికల్లో పోటీపై చర్చించలేదని స్పష్టంచేశారు. నిత్యం ప్రజల్లో ఉండే తనకు బీజేపీ టికెట్ రాకపోవడంతో సీఎం బాధపడ్డారని చెప్పారు. 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం చూసి రేవంత్‌రెడ్డి వచ్చినట్లు చెప్పారు. తన భవిష్యత్తును పార్టీ అధినాయకత్వమే చూసుకుంటుందని చెప్పారు. కాగా, జితేందర్‌రెడ్డికి ప్రధాని మోదీ, అమిత్‌షాతో సన్నిహిత సంబంధాలున్నాయి. అయితే, తనకు టికెట్ రాలేదని తెలిసి ఓదార్చేందుకే.. సొంత జిల్లా వాసి అయిన రేవంత్ వచ్చి కలిశారని చెప్పినా మహబూబ్‌నగర్ బీజేపీ, కాంగ్రెస్ వర్గాల్లో మాత్రం పార్టీ మార్పు ఊహాగానాలు పెద్దఎత్తున సాగాయి.

అరుణ ప్రెస్‌మీట్‌లో జితేందర్ కుమారుడు

మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ పేరును ప్రకటించాక జితేందర్‌రెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి అభినందలు తెలిపారు. గురువారం జితేందర్‌రెడ్డి నివాసానికి సీఎం రేవంత్ వెళతారని ప్రచారం జరుగుతున్న సమయంలోనే పాలమూరులో అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులోనూ మిథున్‌రెడ్డి పాల్గొనడం గమనార్హం.

నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల కిందట వచ్చి, సంస్థాగత బలోపేతంపై రాష్ట్ర పార్టీకి దిశానిర్దేశం చేశారు. బీజేపీ సోషల్ మీడియా వారియర్స్‌తో పాటు పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి క్యాడర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీజేపీ ముఖ్య నేతలతో భేటీ అయి పోలింగ్ బూత్‌ల పటిష్ఠత ఆవశ్యకతను వివరించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ శుక్రవారం మరోసారి రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఆయన మూడు రోజుల పాటు పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు నగరంలో మోదీ రోడ్ షోను నిర్వహించినట్లుగానే ఈసారి కూడా బీజేపీ అదే విధంగా ప్లాన్ చేస్తోంది. మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు కలిపి ఒక కేంద్రంలో ప్రధాని ఎన్నికల ప్రచారం కొనసాగించేలా రాష్ట్ర పార్టీ ప్రణాళిక రూపొందించింది. ఇందుకు అనుగుణంగా మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ సెగ్మెంట్లకు కలిపి శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటారు. మీర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి చౌరస్తా 1.3 కి.మీ మేర ఈ రోడ్ షోను భారీ ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం సాయంత్రం 4.50 గంటలకు ప్రధాని ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. 5 గంటల నుంచి 6 గంటల వరకు రోడ్ షోలో పాల్గొంటారు. మల్కాజ్‌గిరి చౌరస్తాలో ప్రసంగిస్తారు. అనంతరం, ప్రధాని రాజ్‌భవన్‌కు వెళ్లి బస చేస్తారు. శనివారం ఉదయం 11 గంటలకు బయలుదేరి నాగర్‌కర్నూలులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి ఈ సభను ఏర్పాటుచేశారు. అనంతరం గుల్బర్గా బయలుదేరి వెళతారు. తిరిగి 18న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ సెగ్మెంట్లకు సంబంధించి ఈ సభను ఏర్పాటు చేసినట్లు బీజేపీ వర్గాలు వివరించాయి.

రేవంత్‌కు అభద్రతా భావమెందుకు?: లక్ష్మణ్

కాంగ్రెస్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అభద్రతా భావంతో మాట్లాడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలనే కోరుకుంటున్నామని.. కానీ నిలబెట్టుకోలేకపోతే వారి కర్మ అని అన్నారు. రాష్ట్రంలో 12కు పైగా స్థానాల్లో బీజేపీ విజయం ఖాయమని మాజీ ఎంపీ, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఓటమికి, ఆ పార్టీ పతనానికి అహంకారమే కారణమని మాజీ ఎంపీ, బీజేపీ మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి సీతారాం డిల్లీలో విమర్శించారు. ప్రజలే ఆ అహంకారాన్ని అణచివేశారని తెలిపారు.

పలు ప్రాజెక్టులకు అనుమతులు

హైదరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలకు పరిపాలనపర అనుమతులు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగుపై రూ.107.30 కోట్లతో ఆనకట్ట, నాగార్జున సాగర్ ఎడమకాలువపై రూ.35.75 కోట్లతో కొడుమూరు ఎత్తిపోతల పథకం రెండో దశ, కరీంనగర్ జిల్లాలోని కలువల వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చింది.

తెలంగాణలో కాంగ్రెస్‌దే హవా!

17 లోక్‌సభ స్థానాల్లో 10 ఆ పార్టీ ఖాతాలోకే.. బీజేపీ-4, బీఆర్ఎస్-2, మజ్లిస్-1

» ఏపీలో టీడీపీ కూటమికి ఘన విజయం

» 25 సీట్లలో 20 గెల్చుకునే అవకాశం

» ఉత్తరాదిన మళ్లీ బీజేపీ ప్రభంజనం

» పలు రాష్ట్రాల్లో కమలం క్లీన్ స్వీప్!

» ఏబీపీ-సీఓటర్ సర్వే అంచనాలు

» తెలంగాణలో బీజేపీ 8 సీట్లు గెలుస్తుందని నెట్‌వర్క్ 18 సర్వే వెల్లడి



న్యూఢిల్లీ, మార్చి 14: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 10 స్థానాలను కైవసం చేసుకోనుందని ఏబీపీ- సీ ఓటర్ ఒపీనియన్ పోల్ అంచనా వేసింది. మొత్తం 17 స్థానాల్లో బీజేపీ 4, బీఆర్ఎస్ 2, ఎంఐఎం 1 స్థానం గెలవవచ్చని పేర్కొంది. కాగా, ఓట్ల విషయానికొస్తే.. కాంగ్రెస్ 43 శాతం, బీఆర్ఎస్ 28 శాతం, బీజేపీ 25 శాతం, ఎంఐఎం ఒక శాతం ఓట్లను దక్కించుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి, వైసీపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోరు ఉంటుందని ఈ సర్వే వెల్లడించింది. మొత్తం 25 సీట్లలో టీడీపీ కూటమి 20 సీట్లను తమ ఖాతాలో వేసుకుంటుందని, వైసీపీ కేవలం 5 స్థానాలకే పరిమితమవుతుందని పేర్కొంది. ఓట్ల పరంగా కూటమికి 45 శాతం, వైసీపీకి 42 శాతం, కాంగ్రెస్‌కు 3 శాతం ఓట్లు లభిస్తాయని తెలియజేసింది. ఇతర రాష్ట్రాల విషయానికొస్తే ఈ సర్వే వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ స్వీప్

కర్ణాటకలో బీజేపీ-జేడీఎస్ కూటమి 23 సీట్లను, కాంగ్రెస్ ఐదు సీట్లను దక్కించుకుంటాయి. తమిళనాడులో మొత్తం 39 సీట్లనూ డీఎంకే-కాంగ్రెస్ కూటమి స్వీప్ చేయనుంది. కేరళలో ఉన్న 20 సీట్లలో 16 సీట్లు కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెల్చుకోనుంది. మిగిలిన నాలుగు సీట్లు వామపక్ష (ఎల్‌డీఎఫ్) కూటమి కైవసం చేసుకుంటుంది. బీజేపీకి ఒక్క స్థానం కూడా దక్కే అవకాశం లేదు. ఇక దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం, అత్యధికంగా 80 సీట్లను కలిగి ఉన్న యూపీలో ఈసారి కూడా బీజేపీ హవా వీయనుంది. 74 స్థానాలను ఆ పార్టీ సారథ్యంలోని ఎన్‌డీఏ కైవసం చేసుకుంటుంది. ఎస్పీ-కాంగ్రెస్‌లకు ఆరుకు మించి లభించే అవకాశాల్లేవు. బిహార్‌లో మొత్తం 40 స్థానాలకుగాను ఎన్‌డీఏ కూటమి 32 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసే అవకాశం ఉంది. మిగిలిన ఎనిమిది సీట్లకే ఇండియా కూటమి పరిమితం కావచ్చు. పంజాబ్‌లో మొత్తం 13 స్థానాలు ఉండగా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరు స్థానాలను గెల్చుకునే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ 5, బీజేపీ, అకాలీదళ్ చెరో స్థానాన్ని ఖాతాలో వేసుకోవచ్చు. 14 సీట్లున్న జార్ఖండ్‌లో 12 ఎన్‌డీఏ కూటమికి, రెండు ఇండియా కూటమికి లభించవచ్చు. దేశ రాజధాని డిల్లీలో మొత్తం ఏడు సీట్లనూ బీజేపీ మరోసారి హస్తగతం చేసుకోనుంది. హరియాణాలో 10 స్థానాలకుగాను బీజేపీ 8, కాంగ్రెస్ 2 స్థానాల్లో విజయం సాధించే అవకాశాలున్నాయి. గుజరాత్ (26), రాజస్థాన్ (25), హిమాచల్ ప్రదేశ్ (4)లను బీజేపీ పూర్తిగా క్లీన్‌స్వీప్ చేయనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న 11 స్థానాల్లో 9 బీజేపీ ఖాతాలోనే పడతాయని ఏబీపీ సీ ఓటర్ సర్వే అంచనా వేసింది. కాగా, నెట్‌వర్క్ 18.. 'మెగా ఒపీనియన్ పోల్' పేరుతో తెలంగాణలో తమ సర్వే వివరాలను గురువారం వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం.. రాష్ట్రంలోని 17 సీట్లలో బీజేపీ 8 కైవసం చేసుకుంటుంది. కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 2, ఎంఐఎం ఒక స్థానంలో గెలిచే అవకాశాలున్నాయి. అయితే, ఓట్ల పరంగా కాంగ్రెస్ అత్యధికంగా 34 శాతం ఓట్లను దక్కించుకుంటుందని, బీజేపీకి 28 శాతం, బీఆర్ఎస్‌కు 27 శాతం, ఇతరులకు 11 శాతం ఓట్లు లభిస్తాయని ఈ సర్వే పేర్కొంది.

మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి

ఆదిలాబాద్‌లో ఆత్రం సక్కు.. మరో రెండు ఎంపీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసిన కేసీఆర్

హైదరాబాద్, ఆదిలాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగనున్న మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గురువారం ప్రకటించారు. మల్కాజిగిరి ఎంపీ స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ స్థానానికి ఆత్రం సక్కు అభ్యర్థిత్వాలను ఆయన ఖరారు చేశారు. ఇప్పటికే ప్రకటించిన వాటితో కలిపి ఇప్పటి వరకు 11లోక్‌సభ స్థానాలకు బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఉప్పల్ టికెట్ రాకపోవడంతో రాగిడి లక్ష్మారెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే మల్కాజిగిరి స్థానం నుంచి పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ అనూహ్యంగా రాగిడి లక్ష్మారెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంపై పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన నేతలతో నందినగర్‌లోని తన నివాసంలో కేసీఆర్ గురువారం భేటీ అయ్యారు. ఆదిలాబాద్‌లో



రాగిడి లక్ష్మారెడ్డి



ఆత్రంసక్కు

పార్టీ అభ్యర్థి ఎవరన్నదానిపై నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ఆదివాసీ ఉద్యమనేత, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించారు. సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయనకు ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో అవకాశం ఇవ్వలేదు. అదేసమయంలో ఆయనకు లోక్‌సభకు అవకాశం ఇస్తామన్న అధినాయకత్వం హామీ మేరకు తాజాగా ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందిన ఆత్రంసక్కు ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు. ఇప్పటికే బీజేపీ పార్టీ ఆదివాసీ నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం, కాంగ్రెస్‌పార్టీ ఆదివాసీ నేతను బరిలోకి దించేందుకు అవకాశం ఉండడంతో బీఆర్ఎస్ కూడా ఆదివాసీనేతకు అవకాశం కల్పించింది. పొత్తుల్లో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీఎస్పీ పార్టీ అభ్యర్థి, జడ్పీ మాజీ ఛైర్మన్ సిడాంగణపతికి అవకాశం దక్కుతుందన్న ప్రచారం జరిగింది. కానీ ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలంతా ఆత్రంసక్కు వైపే మొగ్గు చూపడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. కాగా గత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓటమిపాలైన నగేశ్.. తనకు ఈసారి టికెట్ దక్కదని భావించి పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆయనకు ఆదిలాబాద్ టికెట్ ప్రకటించారు.

అన్నదానం ఏర్పాటు అభినందనీయం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, మార్చి 14 : అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినంద నీయమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. గురువారం పట్టణం లోని రాంనగర్ ప్రాతంలోని అభయ అంజనేయ స్వామి దేవాలయంలో అంజ నేయ స్వామి దీక్ష పరులకు మండల దీక్ష పురస్కరించుకోని అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే పాల్గొన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్ మ్యాడవేణి నరేష్, దేవాలయ అధ్యక్షుడు టేకుల నరేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

మెట్‌పల్లి రూరల్, మార్చి, 14 : మండలంలోని వేంపేట గ్రామంలో పోచ మ్మ బోనాల పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం గ్రా మంలోని పోచమ్మ ఆలయంలో భక్తులు అమ్మ వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు భక్తి శ్రద్ధలతో బెల్లంతో పరమాన్నాన్ని వండి బో నం తయారు చేశారు. బోనం నెత్తిన ఎత్తుకోని డప్పు చప్పుల మధ్య పోతురా జుల విన్యాసాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు బోనంతో ఆలయం చుట్టు ప్రదిక్షణాలు చేసి అమ్మ వారికి బోనం సమర్పించుకోని మొ క్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే విగ్రహాలను ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం

మెట్‌పల్లి, మార్చి, 14 : నియోజక వర్గం అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుల విగ్రహా ల ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం కోరారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వ ర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నాయకుల గుర్తుగా విగ్రహాలను ఏర్పా టు చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. వారు చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యామ రాజయ్య, మర్రి సహదేవ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తి ప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఎల్లా నరేష్, జా జాల రాజగోపాల్, సుంకే ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

'నాణ్యతా ప్రమాణాలు పాటించాలి'

కోరుట్ల, మార్చి 14 : పట్టణంలోని ఐస్‌క్రీం, బేకరీ దుకాణాలలో నాణ్యమైన ప్రమాణాలుతో కలిగిన తినుబండారాలను విక్రమయాంచాలని మున్సిపల్ క మిషనర్ తిరుపతి అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని వాటర్ ప్లాంట్‌లు, ఐస్‌క్రీం కేంద్రాలతో పాటు బేకరీలలోని తినుబండారాలను పరిశీలన జరిపి నిబందలను విరుద్దంగా విక్రయిస్తున్న వాటిని గుర్తించి దుకా ణ యజమానులకు సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ ప్రవీణ్ కుమార్ జరిమానాలు విధించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడారు. ఐస్ క్రీం తయారి దారులు, వాటర్ ప్లాంట్ యజమానులు ఐఎస్ఐ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. లైసెన్స్ లేని యజమానులకు పురపాలక సంఘం 2019 చట్టరిత్యా చర్యలు చెపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అంజయ్యలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా

ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 14: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దినో త్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బోర్‌వెల్ వేయించినట్లు తెలిపారు. పాఠశాలకు సంబంధించిన సమ స్యలను తన దృష్టికి తీసుక రావాలని, వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడ విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలు వురుని అలరించాయి. అంతకు ముందు ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు పాఠ శాల పక్షాన ఉపాధ్యాయులు స్వాగతం పలికి నరసింహుని చిత్రపటాన్ని అం దించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, జడ్పీ టీసీ బత్తిని అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొలిచాల శ్రీనివాస్, ఉపా ధ్యాయులు రావులపెల్లి శ్రీనివాస్, గుండి శంకర్, తూప్రాన్ పుష్పలత, సంగన భట్ల సంజీవ్‌కుమార్, చిలివేరి కవిత, దహెగం గణేష్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

రాయికల్, మార్చి 14: మండలంలోని భూపతిపూర్ గ్రామంలో లక్ష్మీ నృసిం హస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. వేములవాడ ప్రధాన అర్చకులు గిరిధరాచార్యులు ఆధ్వ ర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు. అలాగే రథోత్సవ కార్యక్రమం నిర్వ హించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ఎంపీపీ యాచమనేని మహేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, ఆలయ చైర్మన్ సంకోజి మహేష్, అర్చకులు కాకుస్థం వెంకటకృష్ణ, వెంకటరమణ, సభ్యులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడ్డ ఇద్దరిపై కేసు

మెట్‌పల్లి, మార్చి 14: పట్టణంలోని పలువురి ఆర్యవైశ్య సంఘం నాయకు లపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. పోలీసులు, ఆర్యవైశ్యులు తెలిపిన వివరాల ప్ర కారం.. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కుల సభ్యులు బుధవారం రాత్రి కూ రగాయల మార్కెట్‌లోని సంఘ భవనంలో మీటింగ్ నిర్వహించుకున్నారు. మీ టింగ్ ముగించుకొని ఇంటికి వెళ్లడానికి సంఘ భవనం నుంచి బయటకు వ స్తుండగా అదే సమయంలో జిందం వంశీ, సాదుల్ల విజయ్ ద్విచక్ర వాహ నంపై అక్కడికి వచ్చి సంఘ భవనంలోనికి చొరబడి అసభ్య పదజాలంతో దు ర్భాషలాడారు. దీంతో వారిని బయటకు వెళ్లాలని కోరుతుండగా చాడ సురేష్, చకినం కేధార్‌నాథ్, దొంతుల సంతోష్, జొన్న శ్రీనివాస్, లింగ రాజేందర్‌లై దాడి చేసి ఇక్కడి నుండి వెళ్లాలని లేకుంటే పొడిచి చంపుతానని బెదిరింపు లకు పాల్పడ్డారు. దీంతో జిందం వంశీ, విజయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యువకుడి చేతిలో గాయపడిన వృద్ధుడి మృతి

మల్యాల, మార్చి 14: మండలంలోని తక్కళ్లపల్లిలో ఈనెల 4న జరిగిన గొడవలో గాయపడ్డ ఆనందాసుల నర్సయ్య(60) చికిత్స పొందుతూ గురు వారం మృతి చెందాడు. మండలంలోని తక్కళ్లపల్లికి చెందిన ఓ యువతిని పెగడపల్లికి చెందిన బోగ మహేష్(27) అనే యువకుడు ప్రేమిస్తున్నాని వే ధిస్తూ ఈ నెల 4న యువతి ఇంటిపైకి కత్తితో దాడికి వెళ్లాడు. అక్కడ యు వతి తల్లి సత్తవ్వ, తాత ఆనందాసుల నర్సయ్యపై కత్తితో దాడి చేయగా వా రితో పాటు మరొకరు తీవ్ర గాయాల పాలు అయ్యారు. దీంతో వారంతా ము కుమ్మడిగా మహేష్‌పై ఎదురుదాడి చేయడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన నర్సయ్యను జగిత్యాలకు అక్కడి నుంచి వరంగల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరా బాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెం దాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

'సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి'

బీర్‌పూర్,మార్చి 14: మండల ప్రజలకు అధికారులు, నాయకులు సమన్వ యంతో సేవలందించాలని ఎంపీపీ మసర్తి రమేష్ అన్నారు. మండల కేంద్రం లోని రైతు వేదిక భవణంలో గురువారం ఎంపీపీ రమేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సభలో పలు అం శాలపై చెర్చించారు. అనంతరం ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ మండలంలో ని గ్రామాల ప్రత్యేకధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో ప్రజల కు సేవలందించాలని, ముందు ముందు గ్రామాల్లో నీటీ సమస్య లేకుండా చూడాలని, విద్యుత్ బిల్లులో మాఫీ రాని వారికి మాఫీ వచ్చేలాగునా అధికా రులు సహకరించాలని అన్నారు. ఎంపీడీవో లచ్చాలు, డి ప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీఎం రాజయ్య, హెల్త్ సూ పర్‌వైజర్ కిషోర్ పవర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నీలిమ, కొల్వాయి సింగి లివిండో చైర్మన్ నవీన్‌రావ్, ఎంపీ టీసీలు లక్ష్మన్, మల్లీశ్వరి తిరుపతి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు

మల్లాపూర్, మార్చి, 14 : ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వాటి కమీషన్ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల గో దాం ప్రారంభోత్సవానికి వచ్చిన కేడీసీసీబీ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి రవీం దర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గోదాం, కార్యా లయం నిర్మాణానికి బ్యాంకు నుంచి రూ. 50లక్షలు లోన్ ద్వారా తీసుకువచ్చా మన్నారు. సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన కమీషన్ డబ్బులు దుర్వినియోగం జరగడం వల్లే నిర్మాణాలకు లోన్ తీసుకరావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటుపై సంబరాలు

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

జగిత్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని పలు వురు ఆర్యవైశ్య సంఘ నాయకులు కలిసి సంతోషం వ్యక్తం చేశారు. గురు వారం పట్ట ణంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్చం అం దించి శాలువాతో సత్కరించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృ షి చేసిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి మండలి సభ్యులకు, ఎమ్మెల్సీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షు డు నూనె శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు ద్వురాజు ఈశ్వర్ పాల్గొన్నారు.

రాయికల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా యాదవ, రెడ్డి, గంగపుత్ర కా ర్పొరేషన్‌ల ఏర్పాటును హర్షిస్తూ ఆయా సంఘాల నాయకులు గురు వా రం సంబరాలు జరుపుకున్నారు. రాయికల్ పట్టణ శ్రీకృష్ణ యాదవ సం ఘం సభ్యులు, మండల రెడ్డి సంఘం నాయకులు, గంగపుత్ర సంఘం, పద్మశాలి సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టా రు. ఈ కార్యక్రమాల్లో యాదవ సంఘం నాయకులు జక్కుల స్వామి, ద నవేని పెద్ద మల్లయ్య, మల్లయ్య, మల్లయ్య, రాజేష్, వెంకటేష్, తాలూకా మల్లేష్, రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

●రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ముదిరాజ్, మేరు, ఆర్యవైశ్య కార్పొరేష న్ల ఏర్పాటును హర్షిస్తూ ఆయా సంఘాల నాయకులు గురువారం సంబ రాలు జరుపుకున్నారు. ఆయా సంఘాల నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మి ఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘం నాయకు లు బత్తిని నాగరాజు, బత్తిని చిన్న భూమయ్య, సార్ల భూమయ్య, పెండెల రాజేష్, పెండెల అంజయ్య, లక్ష్మీనారాయణ, మహేష్, రవి, మందుల ప్రసాద్, రవీందర్, రాములు, మేరు సంఘం నాయకులు సింగు వెంకట్రా ములు, సింగు రాజేశం, గట్ల కిషన్, కావ్య, లతిక, ఉమ, గంగమణి, అర్చ న, సంధ్య, గీత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంప ఆనందం, ఉపాధ్య క్షుడు చౌడారపు కిరణ్, ఇటిక్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, కాం గ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, జలంధర్ రెడ్డి, పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



రాయికల్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మేరు సంఘం నాయకులు

కథలాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్లను ఏర్పా టు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, ఆర్యవైశ్యులు, గంగపుత్రులు, యాదవ సంఘ సభ్యులు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. విద్యార్థుల భ విష్యత్ మెరుగుపడనుందని పేర్కొన్నారు. పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

పెగడపల్లి : రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి ప్రకటించడాన్ని హర్షిస్తూ గురువారం పెగడపల్లి మండల కేంద్రం లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరా భిషే కం చేశారు. అంబేద్కర్ కూడలిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం లో రెడ్డి సంఘం నాయకులు కాటం నర్సింహారెడ్డి, సంధి మల్లారెడ్డి, ఎన్ రెడ్డి సత్యనారాయణరెడ్డి, గంగారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

●వైశ్య ఫెడరేషన్ ఏర్పాటును హర్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటా నికి గురువారం పెగడపల్లి మండల వైశ్య సంఘం నాయకలు క్షీరాభిషే కం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెలికంటి కిషన్, గంప వెంకటరమణ, బేతి శ్రీనివాస్, పెద్ది రమేష్, ఆదిపురం నరసయ్య, గంప కిషన్, శ్రీనివాస్, బీరెల్లి వైకుంఠం, కొలిపాక సురేష్, జనార్థన్ పాల్గొన్నారు.

బుగ్గారం: పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు బండారి మహేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సీ ఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్, మండల అధ్యక్షులు బండారి మహేష్,గౌరవ అధ్యక్షులు ఇట్టే లక్ష్మీనారయణ, ప్రధానకార్యదర్శి మామి డాల శ్రీనివాస్, మార్కెండయ్య ఆలయ అధ్యక్షులు బుదరావు పరమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, నాయకలు సిగిరి అంజిత్ కుమార్, కొడిమ్యాల రాజన్న పాల్గొన్నారు.

వైభవోపేతం..పవిత్రోత్సవం



పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న అర్చకులు, అధికారులు



పూజా కార్యక్రమాలు జరుపుతున్న అర్చకులు

● కొండగట్టులో ఘనంగా ప్రారంభం

మల్యాల, మార్చి 14: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో ప్రతి ఏటా నిర్వహించే పవిత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. మూ డు రోజుల పాటు జరిగే పవిత్రోత్స వాల్లో భాగంగా మొదటిరోజు ఆలయ అర్చ కులు ఉత్సవ మూర్తులకు వేకువజామున తిరుమంజన ము, ఆరాధన కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం పవిత్రాహ్వానము, పుణ్యహవాచనము, రక్షాబం ధనం, ఋత్విక్‌వరుణం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతార్చన, అగ్ని ప్రతిష్ఠ, హవనం, స్వామి వారికి అభిషేకం, అర్చన, మహనివేధన, మంత్రపుష్పం, తీర్థప్ర సాద వితరణ చేశారు. సాయంకాలం విష్ణు సహస్ర నామ, హనుమాన్ చాలీసా పారాయణాలు చేశారు. అనంతరం స్థాపిత దేవతారధన, హవనం, ధాన్యాదివా సం, బలిహరణం, వేదసదస్యం, మంత్రపుష్పం, శాత్తుమొర, తీర్థప్రసాద వితరణ కార్యక్ర మాలను ఆలయ అర్చకులు, వేదపండితులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పట్టు వస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. భ క్తులు సామూహిక భజనలు, రామనామ సంకీర్తనలు చేశారు. కార్యక్రమంలో ఏ ఈవో అంజయ్య, ఆలయ పర్యవే క్షకులు సునిల్, శ్రీనివాస్‌శర్మ, ఆలయ స్థానాచా ర్యులు కపీంధర్, ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రామకృష్ణ, రఘు ఉపప్రధా నర్చకులు చిరం జీవి, అధికారులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

రు. 26 లక్షల ప్రొసీడింగ్స్ అందజేత

కథలాపూర్, మార్చి 14 : మండలంలోని పలు గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్లు, ఎంపీ లాడ్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను కుల సంఘా ల సభ్యులకు గురువారం బీజేపీ నాయకులు అందజేశారు. ఎంపీ నిధుల కింద సిరికొండ రజక సంఘంకు రు. 3 లక్షలు, బొమ్మెన ముదిరాజ్ సంఘంక రు. 3 లక్షలు, ఉపాధి హామి పథకం కింద తాండ్ర్యాల, అంబారిపేటకు రు. 5 లక్షలు, తుర్తికి రు. 10 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రొసీడిం గు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొ డిపల్లి గోపాల్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

యమ ధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, మార్చి 14: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసిం హస్వామి అనుబంధ యమ ధర్మరాజు ఆలయంలో గురువారం స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భరణి నక్షత్రం సందర్భంగా ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు ప్రదీప్, ఒద్దిపర్తి కళ్యాణ్ స్వామి వారికి రుద్రాభిషేకం, ఆయుష్యసూక్తం, మంత్రపుష్ప కార్యక్రమాలు ని ర్వహించారు. అప మృత్యుని వారణ కోసం అర్చకులు పూజలు నిర్వహించారు. స్థానిక లక్ష్మీనరసింహ స్వామి అనుబంధ ఆలయాల్లో కూడా స్వామి వారలను భక్తులు దర్శనం చేసు కున్నారు. ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్ వైజర్ హైమదిబేగం

మెట్‌పల్లి రూరల్, మార్చి, 14 : ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పౌష్టికాహా రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ హైమదిబేగం సూ చించారు. గురువారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేం ద్రంలోని చిన్నారుల బరువు, ఎత్తుల కొలతను తీసుకొన్న అనంతరం, పూర్వ ప్ర థమిక విద్యా, బాల సందర్శన, చిన్నారులకు పుస్తకాలను చూపుతూ అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బా లింతలు తీసుకొనే ఆహారంలో ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభు త్వ అందజేస్తున్న నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు శ్రీదేవి, రాజేశ్వరి, ఆయాలు, వహిళలు పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ మండలంలోని ఇటిక్యాల 5వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు 0-5 సంవత్సరాల పిల్లల తల్లులకు పాలు, పరిశు భ్రమైన ఆహార అలవాట్లు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పిం చా రు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, ఎడ్దండి అనురాధ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని 10 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్‌వాడీ టీచర్ విజ యలక్ష్మీ మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకోవటం వలను కలుగు ప్రయోజనా లను వివరించారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు తినటం వలన రోగ నిరోధక శక్తి పెరుతుందన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయా పద్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో చిన్నారుల ఎత్తులను పరిశీలిస్తున్న అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి

మల్యాల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మల్యాల, ము త్యంపేటలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌ ష్టికాహారం తది తర వాటిపై అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలకు అవ గాహన కల్పించారు. అంగన్‌వాడీల్లో అందజేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

విపత్తు సమయంలో సమయస్ఫూర్తితో స్పందించాలి

వెల్గటూర్, మార్చి 14: ఏదైనా విపత్తు సమయంలో ప్రజలు సమయస్ఫూర్తితో స్పందించాలని జాతీయ ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) వి శాఖపట్నం బృంద సభ్యులు సూచించారు. గురువారం మండలంలోని చెగ్యాం గ్రామంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీటీసీ రంగు తిరుపతి ఆధ్వర్యంలో ప్రకృతి వి పత్తులపై ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్ డీఆర్ఎఫ్ బృందం సభ్యుడు కానిస్టేబుల్ అనిల్ కుమార్ వరదల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినపుడు మునిగి పోకుండా అందుబాటులో ఉన్న వస్తువు ల ను ఎలా వినియోగించుకొని మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో అవగాహన క ల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరిగి రక్తస్రావం జరిగినపుడు చేయాల్సిన ప్రథ మ చికిత్స, పాము కాటుకు గురి అయిన వ్యక్తికి అందిచాల్సిన ప్రథమ చికిత్స గు రించి వివరించారు. గుండె పోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ ఎలా చేయాలో అవ గాహన కల్పించారు. వడదెబ్బ తగిలినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిం చారు. అనంతరం తహశీల్దార్ శేఖర్ మాట్లాడుతూ చెగ్యాంలో అవగాహన కార్య క్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విపత్తు సమయంలో ఎన్ డీఆర్ఎఫ్ బృందం సూచించిన సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డీటీ గంగాధర్, ఆరై రాజేశ్వరి, ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ కు మార్ సరోజ్, పంచాయితీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



చెగ్యాంలో సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందం

18న పెగడపల్లి రాజన్న ఆలయ కమిటీ ఎన్నిక

పెగడపల్లి, మార్చి 14 : మండల కేంద్రంలోని స్వ యంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ నూతన కమి టీని ఈ నెల 18న ఎన్నుకోనున్నట్లు ప్రస్తుత చైర్మన్ భూ మాడి గంగారెడ్డి, ప్రచార కార్యదర్శి మాదారపు కిషన్‌రా వులు ఒక ప్రకటనలో తెలిపారు. 18న సోమవారం ఉద యం 9.30 గంటలకు శాశ్వత సభ్యత్వం కలిగిన సభ్యు లందరు హాజరై నూతన కమిటీని ఎన్నుకోవాలని ఈ సం దర్భంగా వారు కోరారు.

బోరు బావి ప్రారంభం

రాయికల్, మార్చి 14: రాయికల్ సామూహిక స్మశాన వాటికలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన బోరు బావిని గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హ న్మాండ్లు ప్రారంభించారు. అలాగే హైమాస్ లైట్‌ను ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీసర్పంచ్ సతీమణి అవయవదానం

కథలాపూర్, మార్చి 14 : మండలంలోని అంబారిపేట మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ సతీమణి రాధ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా గురువారం అవయవదానం చేశా రు. హైదారాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో రాధ చికిత్స పొందుతూ మరణించగా ఆసుపత్రి వైస్ చైర్మన్ మంగా దేవి ఆధ్వర్యంలో కిడ్నీలు, లివర్, గుండె, కళ్లు వంటి అవ యవాలను ఆసుపత్రికి ఆందజేశారు. సాయంత్రం అంబా రిపేటలో రాధ దహన సంస్కారాలు నిర్వహించగా గ్రామ స్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.

మహిళా సమైఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

కథలాపూర్, మార్చి 14 : మండలంలోని కలికోటలో గురువారం ఎస్‌డీఎఫ్ నిధులు రు. 4 లక్షలతో చేపట్టను న్న గ్రామ మహిళా సమైఖ్య సంఘ భవన నిర్మాణ పను లను గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేకాధి కారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, కల్లెడ గంగాధర్, దరావత్ సీతారం, గ్రామస్తులు ఉన్నారు.

పరీక్షా ప్యాడ్లు పంపిణీ

కథలాపూర్, మార్చి 14 : మండల కేంద్రంలోని మో డల్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఎస్ ఎంసీ మాజీ చైర్మన్ కందారి కిషన్‌రెడ్డి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బాగా చదివి ప రీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఉ న్నత చదువులు చదివి మంచి పేరు సం పాదించాలని కోరారు. ప్రిన్సిపాల్ తాటి కొండ నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రారంభమైన హనుమాన్ మండల దీక్షలు

మెట్‌పల్లి రూరల్, మార్చి, 14 : హనుమాన్ జయంతి పురస్కరించుకోని భక్తులు స్వీకరించే మండల దీక్షలు గు రువారం ప్రారంభమయ్యాయి. మండలంలోని బండలిం గాపూర్ గ్రామ శివారులోని మరో కొండగట్టు గుడిలా ప్రా ముఖ్యత గల హనుమాన్ దేవాలయంలో వేకువ జాము న స్వాములు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పురోహితుడు చేతుల మీదుగా మాల స్వీకరణ చేపట్టారు. అనంతరం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసి హారతి కార్యక్రమాలను చేపట్టారు. మొదటి రోజు మండ లంలోని 345 మంది హనుమాన్ మాలను భక్తులు స్వీక రించినట్లు పురోహితుడు తెలిపారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

వెల్గటూర్, మార్చి 14: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చే యాలని జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ రాజేష్ సూచించారు. గు రువారం చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథ మిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన పాఠశాలల్లో నిర్వహిస్తున్న సీసీఈ మార్కుల రిజి స్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వి ద్యార్థులతో మాట్లాడుతూ పరిధిలో మంచి ఫలితాలు సా ధించేలా చదవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు బి. ప్రభాకర్, వెంకట నర్సయ్య, పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీపై ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం, మార్చి 14: ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ తిమ్మాపూర్‌కు చెందిన నేరెళ్ల దేవేందర్‌పై టీపీసీ సీ కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ గురువారం ఫిర్యాదు చేశారు. కట్ట మనోజ్ యాదవ్ మాట్లాడుతూ తన రాజ కీయంగా ఎదుగుదలను తట్టుకోలేక నేరెళ్ల దేవేందర్ త నను చంపుతానని బెదిరిస్తున్నాడని అన్నారు. దేవేందర్‌కు చెందిన రైస్‌మిల్‌లో జరుగుతున్న అక్రమాలను మాజీ ఉ ప సర్పంచ్ చల్ల సునీల్ ఫిర్యాదు చేయగా ఆ వ్యవహారం లో తనకు సంబంధం ఉన్నదనే అనుమానంతో ఈ నెల 12న గ్రామంలో మనోజ్‌ను చంపుతానని బెదిరించినట్లు తెలిపారు. దేవేందర్‌తో తనకు ప్రాణభయం ఉందని తన కు రక్షణ కల్పించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.